క్లుప్తంగా

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలో తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఈనెల 19న వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీవిజన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పెన్షనర్లకు కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యపరీక్షలకు పెన్షనర్లు తమ హెల్త్ కార్డులను వెంట తీసుకురావాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ మండల ఇన్‌చార్జ్‌గా భానుప్రకాశ్



భానుప్రకాశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన వల్లాల భానుప్రకాశ్ శనివారం యూత్ కాంగ్రెస్ మండల ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, నాతి వీరమల్లుగౌడ్, లక్ష్మీకాంత్, రవి, జాన్‌వెస్లీ, అనిల్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయల అమ్మకానికి 19న వేలంపాట

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 20నుంచి మార్చి 8వరకు జరగనున్న నేపథ్యంలో కొబ్బరికాయల దుకాణం నిర్వహణకు ఈనెల 19న స్థానిక దేవాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి వై. శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.10వేలు డిపాజిట్ చేయాలని అన్నారు.

విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

ఆత్మకూర్(ఎస్) : ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సంజీవ అన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై ప్రత్యేకాధికారులు గ్రామసభలు నిర్వహించి పథకం లక్ష్యాలను వివరించారు. పలువృత్తుల వారు రూ.2లక్షల రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

అల్పాహారం అందజేత



అల్పాహారం అందజేస్తున్న శేషగిరిరావు

మద్దిరాల : మండలంలోని రెడ్డిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు కంచరదాసు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ప్రముఖ సామాజిక వేత్త దుగ్యాల శేషగిరిరావు శనివారం విద్యార్థులకు వివిధ రకాల అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం అబ్బయ్య దాతలను అభినందించారు. కార్యక్రమంలో జక్కుల సూరయ్య, బర్పటి రేణుక, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి : మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండాకు చెందిన గుగులోతు పంతులు (80) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో తండాకు చెందిన గుగులోతు సుమలత–రామకృష్ణ బాధిత కుటుంబానికి రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సురేందర్, వీరన్న, శంకర్, హేమ, భాస్కర్, సంతోష్ పాల్గొన్నారు.

కుల గణనకు ఆమోదం తెలపడంపై హర్షం

అర్వపల్లి : బీసీ కులగణనకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలపడం పట్ల బీసీ సంఘం నాయకుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంగు జానయ్య హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలంతా ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు.

పృథ్వీకి అభినందన

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న పృథ్వీ లైఫ్ సేవింగ్ స్టిక్ తయారు చేసి రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ ప్రాజెక్టుకు ఎంపికయ్యాడు. దీంతో శనివారం మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పృథ్వీని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



అర్వపల్లి : కాసర్లపహాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో వివిధ పాత్రలలో విద్యార్థులు



ఆత్మకూర్ (ఎస్) : వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్, తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా పాత్రలు పోషించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం డి.యల్లయ్య, ఉపాధ్యాయులు దుర్గయ్య, వెంకట్‌రెడ్డి, ఉమా, నుస్రత్‌ఉన్నీసాబేగం, శ్రీధర్‌రెడ్డి, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపురంలో కార్యక్రమంలో హెచ్ఎం డి.చాంప్లానాయక్, ఉపాధ్యాయులు కె.నర్సయ్య, స్నేహలత, వర్దెల్లి కృష్ణయ్య, రవీందర్, కొండ వెంకన్న, ఎన్.వెంకన్న, సీనయ్య, అశోక్, రెహానబేగం, మాధవి, సునంద, ప్రశాంతి, లలిత, సంపత్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా మారి అలరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగభూషణం, నాగలక్ష్మి, సంతోష్‌కుమార్, వనజ, ప్రభాకర్, యాదగిరి ఉన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని మాచనపల్లి ప్రాథమికోన్నత, మిర్యాల హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, రాజకీయ నాయకులుగా, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి రాములు నాయక్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు మేడిపల్లి శ్రీనివాస్, బాలస్వామి, మహేష్ ఉన్నారు.

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని జీఆర్ వివేకావాణి పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్రలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంతోష్‌శర్మ, ప్రిన్సిపల్ స్వప్న పాల్గొన్నారు.



అర్వపల్లి : తిమ్మాపురంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



నూతనకల్ : మాచనపల్లిలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

బ్రహ్మోత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు



జేసీబీతో ఆలయ పరిసరాలను శుభ్రం చేయిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 18నుంచి మార్చి 8వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. దేవాలయం ఎదుట, ఆవరణ, పరిసరాలలో జేసీబీతో కంపచెట్టు తొలగించి మట్టి పోసి చదును చేయిస్తున్నారు. కాగా ఇప్పటికే ఆలయం చుట్టూ భక్తులు ప్రదక్షణలు చేయడానికి దాత సహకారంతో సీసీ నిర్మాణం పూర్తి చేయించారు. అలాగే ఆలయానికి విద్యుదీకరణ పనులు చేపట్టారు. ఉత్సవాల ఏర్పాట్లను శనివారం ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి వై. శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పి. శ్రీనివాస్‌రెడ్డి, అర్చకుడు రాంబాబుఅయ్యంగార్, ధర్మకర్తలు, నాయకులు పరిశీలించారు.

బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం దేవాలయ ఆవరణలో ఉత్సవ కమిటీ, నాయకులు, భక్తుల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి, ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, ధర్మకర్తలు కనుకు రేణుక, సోమయ్య, శేఖర్, కృష్ణమూర్తి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, నాయకులు సైదులు, మహరాజు, కోటిప్రసాద్, మోరపాక రాములు, పులిచర్ల కృష్ణమూర్తి, నోముల వంశీ, మాజీ జడ్పీటీసీ కె. అవిలయ్య పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ ఏర్పాటు

అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 20నుంచి మార్చి 8వరకు జరగనున్నాయి. అయితే దేవస్థానానికి పాలకవర్గం లేకపోవడంతో బ్రహ్మోత్సవాల నిర్వహణకు గాను ఈ ఉత్సవ కమిటీని అధికారులు ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి ధర్మకర్తలుగా కనుకు రేణుక, జెర్రిపోతుల సోమయ్య, గడ్డం శేఖర్, రత్నం లక్ష్మాజీ, కృష్ణమూర్తి నియమితులయ్యారు.

విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

నాగారం : విద్యార్థులు పరీక్ష సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల పంచాయతీ అధికారి ధార శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఫణిగిరి జెడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని, విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రిపరేషన్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు నారాయణ, రేణుక, నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో శుక్రవారం రాత్రి సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషాపద్మిని ఛాయాసమేత సూర్యనారాయణస్వామి విగ్రహాలను ఊరేగింపుగా మండపంలోకి తీసుకొచ్చి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. కల్యాణోత్సవాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌స్వామి, కర్నాటి నాగేశ్వర్‌రావు, గుండా ప్రభాకర్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గణపురం నరేష్, బాలమురళికృష్ణ, గిరిధర్, మణికంఠ, వేదపండితుడు మార్తి శ్రీనివాసశర్మ, అర్చకులు రామశర్మ, వేణుగోపాలశర్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకంలో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి ఆ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిరుమలగిరిలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రభుత్వం ఏర్పడిన 70రోజుల్లోనే ఎమ్మెల్యే సామేల్ మంజూరు చేయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, మార్కెట్ మాజీ చైర్మన్ మూల అశోక్‌రెడ్డి, నాయకులు కొండల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జమ్మిలాల్, సుంకరి జనార్దన్, తిరుమని యాదగిరి, ప్రేమ్‌ప్రసాద్, లక్ష్మయ్య, బత్తుల శ్రీను, సోమనర్సయ్య, ప్రియలతారాముగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను పరిశీలిస్తున్న నోడల్ అధికారి గురువయ్య

తుంగతుర్తి : పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలోనే మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ అధికారి గురువయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, శ్రీ విద్యాభారతి, మేరిమదర్ పాఠశాలలను సందర్శించి, పదోతరగతి విద్యార్థులకు చెందిన అంతర్గత మార్కులకు పరిశీలించారు. కార్యక్రమంలో పరిశీలన బృందం సభ్యులు గుజ్జ భాస్కర్, కృష్ణవేణి, సునీత, హెచ్ఎంలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి

నూతనకల్ : పల్స్‌పోలియో కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో ఎన్‌డీడీ ప్రోగ్రాంపై వైద్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి కీసర అశ్రితారెడ్డి, అంగన్‌వాడీ, ఆశా, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న భక్తులు

మద్దిరాల : మండల పరిధిలోని మామిండ్లమడవ గ్రామంలో అనపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర సమేత గణపతి, నవగ్రహ త్రయాహ్నిక ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నూకల జగన్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, మల్లు కపోత్తంరెడ్డి, కొలింగారెడ్డి, వాసంపెల్లి వెంకట్‌రెడ్డి, మల్లు ఉపేందర్‌రెడ్డి, అజ్మీర రవి, బిక్షం, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం



సుప్రియను సన్మానిస్తున్న జెడ్పీటీసీ జీడి భిక్షం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని వేములకొండ సుప్రియ ఇటీవల ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరిగిన అండర్–14 విభాగంలో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో శనివారం గ్రామానికి చెందిన సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం సుప్రియను శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థుల సౌకర్యార్థం వాలీబాల్ పోల్స్ ఏర్పాటుకు పాఠశాలకు తనవంతు సాయంగా రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చాంప్లనాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట రూరల్ : కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



పెన్‌పహాడ్ : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తుంగతుర్తిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక జనగాం క్రాస్‌రోడ్డులో జెడ్పీటీసీ జీడి భిక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, పార్టీ నాయకులు కక్కిరేణి నాగయ్య, బుడిగె నవీన్‌గౌడ్, బైరెడ్డి బీమ్‌రెడ్డి, కాటసాని వెంకట్‌రెడ్డి, కుంట్ల సుదర్శన్‌రెడ్డి, మామిడి కిరణ్, బంటు సైదులు, ఉప్పల సైదులు, మాలి అనంతరెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీలో మాజీ సీఎం కె.చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు, దూపటి రవీందర్, ఎస్.నరోత్తమ్‌రెడ్డి, బత్తుల శ్రీధర్, రవీందర్, యాకూబ్‌నాయక్, రమేష్, రవి, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మండలంలోని నెమ్మికల్లు దండుమైసమ్మ ఆలయం వద్ద పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, కొణతం సత్యనారాయణరెడ్డి, బెల్లంకొండ యాదగిరి, ముద్దం కృష్ణారెడ్డి, మర్ల చంద్రారెడ్డి, బత్తుల ప్రసాద్, కుసగాని బ్రహ్మం, యడవెల్లి ముత్తయ్య, మిర్యాల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని అనంతారం క్రాస్‌రోడ్డు వద్ద శనివారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, కట్ల నాగార్జున, చెన్ను సుదర్శన్‌రెడ్డి, చిట్టెపు నారాయణరెడ్డి, బండి రామకృష్ణారెడ్డి, బిట్టు నాగేశ్వర్‌రావు, జగన్, మాధవరావు, దాసరి శ్రీను, లచ్చయ్య, కృష్ణ, దేవయ్య, మల్లారెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను అర్వపల్లిలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీను, పులిచర్ల ప్రభాకర్, బందెల అర్వపల్లి, కొప్పుల భరత్‌రెడ్డి, గోసుల విజయ్, పొట్టిపాక సైదులు, ఎం. రాజలింగం, లొడంగి లింగరాజు, సుంకరి వెంకన్న, బందెల వెంకన్న, ఎల్లంరాజు, కిరణ్, శంకర్, యల్లయ్య, ఎల్లేష్, రవీందర్, గిరి, సైదులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తుంగతుర్తిలో తెలంగాణ తల్లీ విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు గుండగాని రాములు, దొంగరి శ్రీనివాస్, రమేష్, రవికుమార్, శ్రీనివాస్, నాగమల్లు, వెంకన్న, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, ఇమ్మారెడ్డి దామోదర్‌రెడ్డి, రేసు వెంకటేశ్వర్లు, చూడి లింగారెడ్డి, కనకటి మహేష్, మొగుళ్ల వెంకన్న, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, నాయకులు దుగ్యాల రవీందర్‌రావు, కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తీగల వెంకన్న, లౌవుడ్యా వెంకన్న, వడ్డాణం మధుసూదన్, ఎంపీటీసీలు శిరంశెట్టి వెంకన్న, సుంచు అవిలయ్య, పాతూరి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నాగారం ఎక్స్‌రోడ్డులో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, ఈరేటి అంజయ్య, చిల్లర చంద్రమౌళి, చిప్పలపల్లి సోమయ్య, కూరం వెంకన్న, బండగొర్ల ఎల్లయ్య, సంతోష్, సోమలింగం, మల్యాల అశోక్, వేణుగోపాల్‌రెడ్డి, రాములు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లలిత కళలు నేర్చుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న బాలభవన్ నిర్వాహకులు

సూర్యాపేటటౌన్ : ప్రతి విద్యార్థి లలిత కళలు నేర్చుకుంటే భవిష్యత్‌కు మేలు జరుగుతుందని రిటైర్డ్ అధ్యాపకుడు హమీద్‌ఖాన్, డాక్టర్ గోవర్ధన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలభవన్ ఆధ్వర్యంలో ఎంఏఎం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లలిత కళల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నృత్యం, సంగీతం కళల శిక్షణ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడంతో పాటు వ్యాయామం అవుతుందన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రేణుకదేవి, బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణరెడ్డి, దాసరి ఎల్లయ్య, ఉమా, సత్యనారాయణసింగ్, సాయిచరణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డికి సన్మానం



సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : స్టేట్ ఫైనాన్స్ కమీషన్ సభ్యుడిగా నియమితులైన సంకెపల్లి సుధీర్‌రెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు శనివారం హైదరాబాద్‌లో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.నరేష్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, సుంకరి జనార్దన్, ఎండీ.ఖలీల్, రాజిరెడ్డి, మోహన్, శ్రీనివాస్, రాములు, ప్రభాకర్, శాతవాహనరావు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



నూతనకల్ : జలాభిషేకం చేస్తున్న మహిళలు



తిరుమలగిరి (తుంగతుర్తి) : హోమంలో పాల్గొన్న గ్రామస్తులు, భక్తులు

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్లలో శనివారం బొడ్రాయి, ముత్యాలమ్మ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గ్రామానికి చెందిన ట్రైనీ ఎస్పీ బొక్క చైతన్యరెడ్డి బొడ్రాయికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురంలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హోమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కేశిడి రవీందర్‌రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ కుదురుపాక శ్రీలతారాములు, తిరుమని యాదగిరి, సురేందర్, వెంకన్న పాల్గొన్నారు.

బౌద్ధక్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు

నాగారం : మండలంలోని ఫణిగిరి బౌద్ధక్షేత్రాన్ని శనివారం తిరుమలగిరిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సాంఘీకశాస్త్రం పాఠ్యాంశంలో క్షేత్ర పర్యాటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఖతవ్వకాల ద్వారా పురాతన చరిత్ర వెలికి తీయడం ''అనే అంశాన్ని ప్రత్యక్ష అనుభవం ద్వారా అవగాహన పొందారు. అనంతరం ఫణిగిరి బౌద్ధక్షేత్రంపై క్రీస్తు పూర్వం 1వ శతాబ్దం నాటి బౌద్ధనిర్మాణాలు, విహారాలు, జాతక కథలను వర్ణించే శిల్పాలను ప్రత్యేకంగా చూసి, వాటి వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో గైడ్ టీచర్లు జిల్లేపల్లి జానయ్య, శాంతిప్రియ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.